# బలగం TV
BALAGAM
నిజమే మా బలం.. ప్రజలే మా బలగం
BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com
హైదరాబాద్ మంగళవారం 08 అక్టోబర్ 2024 | www.balagamtv.com | పేజీలు 5


## నేడే ఎన్నికల ఫలితాలు

**బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో**

హర్యానా, జమ్ము కశ్మీర్ శాసనసభ ఎన్నికల ఫలితాలు మంగళవారం వెల్లడి కానున్నాయి. రెండు చోట్లా కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల ప్రధానాధికారులు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఈ రెండు చోట్ల బీజేపీ–కాంగ్రెస్ ముఖాముఖి తలపడుతున్నాయి. హర్యానాలో ఫలితాలపై రాజకీయ పార్టీలు, నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది. హ్యాట్రిక్ విజయంపై బీజేపీ ధీమా వ్యక్తం చేస్తుండగా పదేండ్ల తర్వాత అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ చెప్తున్నది. మరోవైపు 370 అధికరణ రద్దు తర్వాత తొలిసారి జమ్ము కశ్మీర్‌లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయంపై బీజేపీ, పీడీపీ, కాంగ్రెస్–నేషనల్ కాన్ఫరేన్స్ కూటములు ధీమాగా ఉన్నాయి.

ఉదయం 8 గంటల నుంచే ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. ఉదయం పదకొండు గంటల కల్లా తొలి ఫలితం వెల్లడి కానుంది. హర్యానా లో 90 శాసనసభ స్థానాలు ఉండగా 1031 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. 2 కోట్ల మందికిపైగా ఓటర్లలో 67.90 శాతం మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో మొత్తం 90 స్థానాలు ఉండగా.. మూడు దశల్లో పోలింగ్ (సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1) జరిగింది. కాగా కశ్మీర్‌లో ఏ పార్టీకి మెజార్టీ రాబోదని హంగ్ అసెంబ్లీ ఏర్పడే అవకాశాలున్నట్టు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి



# రూ. 11,713.49 కోట్లు విడుదల చెయ్యండి

- రాష్ట్ర పునర్విభజన సమస్యలు పరిష్కరించాలి
- ఐపీఎస్‌ల సంఖ్యను పెంచాలి
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

**బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో**

భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులకు రూ. 11,713.49 కోట్లు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విజ్ఞప్తి చేశారు. వారిని ఢిల్లీలో కలిసి వరద నష్టంపై సమగ్రమైన నివేదికను అందించి తగిన విధంగా ఆదుకోవాలని కోరారు. అలాగే, తెలంగాణలో వామపక్ష తీవ్రవాద ప్రభావం, పెండింగ్ లో ఉన్న రాష్ట్ర పునర్విభజన సమస్యలు, రాష్ట్రానికి ఐపీఎస్ ల కేటాయింపు వంటి పలు అంశాలపై అమిత్ షాతో చర్చించి సహకరించాలని కోరారు.

ఢిల్లీలో కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. తెలంగాణలో ఆగస్టు 31 నుంచి నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని సీఎం తెలిపారు. 37 మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షకుపైగా పశువులు, ఇతర మూగ జీవాలు మృతిచెందాయని, 4.15 లక్షల ఎకరాల్లో పంటతో పాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేలు, చెరువులు, కుంటలు, కాలువలు దెబ్బతిన్నాయని కేంద్ర మంత్రి షా దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు.మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులను తాము వెంటనే చేపట్టామని వివరించారు. ఆయా పనులకు రూ.5,438 కోట్లు విడుదల చేయాలని సెప్టెంబరు రెండో తేదీన తాను లేఖ రాసిన విషయాన్ని కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో పంట, ఇతర నష్టాలపై కేంద్ర బృందం పర్యటించి మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.11,713 కోట్ల మేర నష్టం వాటిల్లిందని సెప్టెంబరు 30వ తేదీన నివేదిక సమర్పించిందని సీఎం తెలిపారు. ఆ నిధులు పునరుద్ధరణ, మరమ్మతుల పనులకు ఎంతమాత్రం సరిపోవని ముఖ్యమంత్రి తెలిపారు. వాటిని ఇప్పటి వరకు విడుదల చేయనందున వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని కోరారు.

2024–25 సంవత్సరానికి సంబంధించి ఎస్‌డీఆర్ఎఫ్ మొదటి, రెండో విడతల కింద రాష్ట్రానికి రూ.416.80 కోట్లను కేంద్రం విడుదల చేసిందని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పునరుద్ధరణ, మరమ్మతు పనులకు విడుదల చేసే నిధులను గతంలో ఎస్‌డీఆర్ఎఫ్ పనులకు సంబంధించిన నిధుల ఉపయోగానికి ముడిపెట్టవద్దని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎస్‌డీఆర్ఎఫ్‌కు సంబంధించిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే వ్యయం చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షాకు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

వామపక్ష తీవ్రవాద ప్రభావిత (ఎల్‌డబ్ల్యూఈ) జిల్లాల నుంచి తొలగించిన ఆదిలాబాద్, మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలను ఎల్‌డబ్ల్యూఈలో తిరిగి చేర్చాలని అమిత్ షాను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లతో తెలంగాణకు సరిహద్దు ఉండటంతో రాష్ట్ర భద్రతపైన మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అంతర్గత భద్రతను దృష్టిలో ఉంచుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రికి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎస్పీవోలకు చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60 శాతం నాలుగేళ్ల నుంచి పెండింగ్?లో ఉందని, ఆ మొత్తం రూ.18.31 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

1,065 మందిని ఎస్పీవోల్లో చేర్చుకోవడానికి నిబంధనలు సడలించాలని కోరారు. తెలంగాణ సరిహద్దుల్లోని ములుగు జిల్లా పేరూరు, ములుగు, కన్నాయిగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల, మహ ముత్తారం, కాటారం వంటి పోలీస్ స్టేషన్లను బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పోలీస్ శాఖ కొత్తగా నియమితులైన పోలీసు సిబ్బందికి గ్రేహౌండ్స్ ద్వారా తీవ్రవాద వ్యతిరేక వ్యూహాల్లో శిక్షణ ఇప్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. 2024–25 సంవత్సరంలో ఈ రకమైన శిక్షణకు అదనపు బడ్జెట్ రూ.25.59 కోట్లు అవసరమని, ఆ మొత్తాన్ని విడుదల చేయాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా పోలీసు దళాలను తీర్చిదిద్దే పనులకు ఉద్దేశించిన ప్రత్యేక మౌలికవసతుల పథకం (ఎస్ఐఎస్)కు తెలంగాణకు కేవలం రూ.6.70 కోట్లు

మిగితా 2వ పేజీలో

# ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ గొప్ప విజయం



- ఇప్పటికే చాలా వరకు నక్సలిజం అంతం అయింది.
- 2026 నాటికి పూర్తిగా అంతం చేయడమే లక్ష్యం

**బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో**

ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ నక్సల్స్‌పై చేస్తున్న పోరాటంలో గొప్ప విజయం అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మావోయిస్ట్ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో భేటీలో కీలక విషయాలను వెల్లడించారు. 15 రోజులకు ఒకసారి సీఎంలు, డీజీపీలు సమీక్ష నిర్వహించాలని.. డీజీపీలు జిల్లాల్లో పర్యటించాలని అమిత్ షా పేర్కొన్నారు.

దేశంలో నక్సల్స్ తీవ్రవాదం తుదిదశకు చేరుకుందని అమిత్ షా వెల్లడించారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో.. అమిత్ షా అధ్యక్షతన మావోయిస్ట్ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ జితేందర్ హాజరయ్యారు. ఏపీ హోంశాఖ మంత్రి వంగల పూడి అనిత, సీఎస్ నీరభ్ ప్రసాద్, డీజీపీ ద్వారకా తిరుమల పాల్గొన్నారు. వీరితోపాటు బీహార్, ఛత్తీస్‌గఢ్, జారండ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఇక కేంద్రమంత్రులు జేపీ నడ్డా, నిత్యానందరాయ్, జుయెల్ ఓరం, సంబంధిత శాఖకు చెందిన కేంద్ర అధికారులు కూడా పాల్గొన్నారు.

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఇప్పటికే చాలా వరకు నక్సలిజం అంతం అయిందని.. అయితే 2026 నాటికి పూర్తిగా అంతం చేయడమే లక్ష్యంగా ఈ సమీక్ష నిర్వహించారు. మావోయిస్టుల కట్టడి, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి, కార్యాచరణ, రాష్ట్రాల భాగస్వామ్యంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ క్రమంలోనే మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టిందని పేర్కొన్న అమిత్ షా.. ఇప్పటివరకు 13 వేల మందికి పైగా నక్సల్స్ ఆయుధాలు వదిలేసి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 2024లో 202 మంది మావోయిస్టులు మృతిచెందగా.. 723 మంది లొంగిపోయారని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లో ఇటీవల లభించిన భారీ విజయం అందరికీ ప్రేరణగా నిలుస్తుందని.. అక్కడ కొందరు మావోయిస్టులు లొంగిపోయారని పేర్కొన్న అమిత్ షా.. భవిష్యత్తులో మరింత స్ఫూర్తితో ఒకే లక్ష్యంతో ముందుకెళ్లాలని సూచించారు

మావోయిస్ట్ రహితంగా మార్చేందుకు అన్ని రాష్ట్రాలు సహకరించాలని ఈ సందర్భంగా అమిత్ షా పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే ఛత్తీస్‌గఢ్ సీఎం, డీజీపీని అమిత్ షా అభినందించారు. నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాల సీఎంలు, డీజీపీలు 15 రోజులకు ఒకసారి నక్సల్ నిర్మూలనపై రివ్యూ మీటింగ్ నిర్వహించాలని అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా మావోయిస్ట్ ప్రభావిత జిల్లాల్లో డీజీపీలు పర్యటించాలని.. 2026 నాటికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాలని పిలుపునిచ్చారు.

10 ఏళ్లలో కేంద్రంలోని మోదీ సర్కార్ చేసిన అభివృద్ధి గురించి వివరించారు. 11,500 కిలోమీటర్ల మేర రోడ్ నెట్‌వర్క్‌తో పాటు 15,300 సెల్‌ఫోన్ టవర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 165 ఏకలవ్య ఆదర్శ పాఠశాలలు కొత్తగా నెలకొల్పినట్లు తెలిపారు. గతంలో 16,400కు పైగా హింసాత్మక ఘటనలు జరగ్గా.. ప్రస్తుతం 7,700లకు తగ్గాయని వెల్లడించారు. ప్రజలు, భద్రతా బలగాల మరణాలు 70 శాతం తగ్గాయని పేర్కొన్నారు. హింసాత్మక ప్రభావిత జిల్లాలు 96 నుంచి 42కు తగ్గినట్లు చెప్పారు. హింసాత్మక ఘటనలు నమోదయ్యే పోలీస్ స్టేషన్ల సంఖ్య 465 నుంచి 171కి పడిపోయినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సమన్వయంతోనే ఇది సాధ్యమైందని అమిత్ షా వెల్లడించారు. 2014 నుంచి ఇప్పటివరకు వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో రూ.3006 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.

## ప్రధాని మోడీతో మాల్దీవుల అధ్యక్షుడు భేటీ



**బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో**

భారత్, మాల్దీవుల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే లక్ష్యంగా మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజు న్యూఢిల్లీలో పర్యటించారు. మాల్దీవుల్లో భారత్ సహకారంతో చేపట్టిన కొత్త రన్‌వే ప్రారంభోత్సవం, అధికారికంగా రూపే కార్డును ప్రారంభించడం వంటి చర్యలు ఇరు దేశాల మధ్య ఆర్థిక, పర్యాటక సహకారాన్ని పెంచుకోవడానికి ఉద్దేశించబడ్డాయి. ప్రధాని నరేంద్ర మోడీ, ముయిజు ఇరువురూ కలిసి సంయుక్తంగా హనిమధూ అంతర్జాతీయ విమానాశ్రయంలోని రన్‌వేను ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. మాల్దీవుల్లో రూపే చెల్లింపుల సేవలను కూడా ఆరంభించారు. అంతకుముందు ఇరువురు నేతలు విస్తృతంగా చర్చలు జరిపారు. ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించుకున్నారు. భవిష్యత్ సహకారానికి కొత్త పంథాను రూపొందిం చామన్నారు. ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన జారీ చేశారు. భారత పర్యాట కులకు ఈ సందర్భంగా ముయిజు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. భారత టూరిస్టులు తమకెంతో విలువైన వారని, వారు తమ ఆర్థిక వ్యవస్థపై సాను కూలమైన ప్రభావాన్ని చూపుతారని పేర్కొన్నారు. ముయిజు దేశాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్‌లో పర్యటించడం ఇదే ప్రథమం. అధి కారంలోకి వచ్చిన వెంటనే ఆయన చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల సంబంధాల్లో ఒడిదుడుకులు తలెత్తాయి. మాల్దీవుల్లో భారత పర్యాటకుల సంఖ్య ఒక్కసారిగా పడిపోయింది. మాల్దీవుల పర్యాటక రంగం బాగా దెబ్బతింది.దీంతో పరిస్థితులను చక్కదిద్దే బాధ్యత తీసుకున్న ముయిజు భారత ప్రజలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.


## గుజరాత్‌లో బాలికపై సామూహిక లైంగికదాడి

**బలగం టీవీ, న్యూఢిల్లీ**

గుజరాత్‌లో దారుణం చోటు చేసుకున్నది. ఒక బాలికపై ఇద్దరు దుండగులు లైంగికదాడికి పాల్పడ్డారు. బాధితురాలి స్నేహితుడిని అడ్డుకొని, అతను చూస్తుండగానే ఈ దారుణం జరగటం గమనార్హం. వడోదర నగరంలోని ఒక నిర్మానుష్య ప్రదేశంలో ఈ ఘటన చోటు చేసుకున్నది. ఒకపక్క గుజరాత్‌లో నవరాత్రుల జరుగుతున్న సందర్భంలోనే ఈ దారుణం జరగటంతో రాష్ట్రంలో మహిళల భద్రతపై ఆందోళన తలెత్తుతున్నది. నవరాత్రి సందర్భంగా నగరంలో గార్బ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అయినప్పటికీ.. ఇలాంటి ఘటన జరగటం మహిళలకు ఆందోళన కలిగించే విషయమని సామాజిక కార్యకర్తలు, హక్కుల సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

తన చిన్ననాటి స్నేహితుడిని కలిసే క్రమంలో రాత్రి 11 గంటల సమయంలో తనపై ఈ దారుణం జరిగిందని బాధితురాలు తెలిపింది. ఈ విషయాన్ని వడోదర రూరల్ ఎస్పీ రోహన్ ఆనంద్ తెలిపారు. " సదరు అమ్మాయి, అబ్బాయి ఇద్దరూ స్కూటీపై అర్ధరాత్రి తిరిగి వస్తున్న క్రమంలో ఐదుగురు వ్యక్తులు నిర్మానుష్య ప్రదేశంలో వారిని ఆపారు. ఆ ఇద్దరితో వాగ్వాదానికి దిగారు. ఆ తర్వాత ఐదుగురు నిందితుల్లో ఇద్దరు అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఉన్న ముగ్గురిలో ఇద్దరు.. బాలికపై లైంగికదాడికి దిగారు. బాధితురాలి స్నేహితుడిని మరొక నిందితుడు నిరోధించాడు" అని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నది. ఘటనా స్థలం నుంచి నిందితులు వెళ్లగానే.. బాధితురాలు పోలీసుల వద్దకు వచ్చి ఫిర్యాదు చేసిందని రోహన్ ఆనంద్ చెప్పారు. నిందితులను పట్టుకోవటానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు వివరించారు. కాగా, ఈ ఏడాది నవరాత్రి పండుగ సందర్భంగా గార్బ వేడుకల టైమింగ్స్‌పై ఉన్న ఆంక్షలను గుజరాత్ ప్రభుత్వం ఎత్తేసింది.

ఈ ఘటనపై గుజరాత్ హోం మంత్రి హర్ష సంఘవి స్పందించారు. దారుణ ఘటనను ఖండించారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని హామీ ఇచ్చారు. మరోపక్క, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్.. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితుల పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. నవరాత్రుల వేడుకల సందర్భంలోనూ రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని ఆరోపించింది. ఈ ఘటనతో రాష్ట్ర శాంతి భద్రతల విషయంలో బీజేపీ ప్రభుత్వ పనితీరు బయటపడిందని గుజరాత్ రాష్ట్ర అంసెబ్లీలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు అమిత్ చావ్‌డా ఆరోపించారు. బీజేపీ పాలనలో రాష్ట్రంలో మహిళలపై దారుణాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.




## అమెరికన్ ద్వయానికి వైద్యంలో నోబెల్

**బలగం టీవీ, న్యూఢిల్లీ**


జన్యు కార్యకలాపాలను నియంత్రించే ప్రాథమిక సూత్రమైన మైక్రో ఆర్ఎన్ఏను కనుగొన్నందుకు అమెరికన్ ద్వయం విక్టర్ ఆంబ్రోస్, గ్యారీ రువ్‌కున్‌లకు వైద్యంలో నోబెల్ పురస్కారం లభించింది. సోమవారం స్వీడన్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నోబెల్ కమిటీ చైర్మన్ థామస్ పెర్ల్‌మాన్ ఈ ఏడాది తొలి నోబెల్ పురస్కారాన్ని ప్రకటించారు. వివిధ రకారల జీవులు ఎలా అభివృద్ధి చెందుతాయి, ఎలా పనిచేస్తాయి అనేదానికి మైక్రో ఆర్ఎన్ఏ కీలకమని వీరు తమ అధ్యయనంలో నిరూపించారని నోబెల్ కమిటీ పేర్కొంది. జన్యు చర్యల నియంత్రణను అవగాహన చేసుకోవడమనేది అనేక దశాబ్దాలుగా కీలక లక్ష్యంగా వుందని, ఈ జన్యు నియంత్రణ గనక అవకతవకలతో సాగినట్టైతే కేన్సర్, మధుమేహం లేదా ఆటో ఇమ్యూనిటీ వంటి తీవ్రమైన వ్యాధులకు దారి తీయగలదని నోబెల్ అకాడమీ పేర్కొంది. తనకు బహుమతి సాధించిపెట్టిన పరిశోధనను ఆంబ్రోస్ హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఉండగా నిర్వహించాడు. ఆయన ప్రస్తుతం మసాచుసెట్స్ యూనివర్సిటీ మెడికల్ స్కూల్‌లో నేచురల్ సైన్స్ ప్రొఫెసర్‌గా ఉన్నారు. గ్యారీ రూవ్‌కున్ తన పరిశోధనను మసాచు సెట్స్ జనరల్ ఆస్పత్రి, హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో నిర్వహించారు. ఆయన ప్రస్తుతం హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారని పెర్ల్ మాన్ తెలిపారు. గత సంవత్సరం మెడిసిన్‌లో నోబెల్ బహుమతి హంగేరియన్– అమెరికన్ కటాలిన్ కారికో, అమెరికన్ డ్రూ వీస్‌మాన్‌లకు లభించింది. ఈ అవార్డు కింద కోటి పది లక్షల స్వీడిష్ క్రోనార్లు ( 10 లక్షల డాలర్లు) నగదు బహుమతిని డిసెంబరు 10న అందజేస్తారు. ఈ ఏడాది నోబెల్ బహుమతుల సీజన్‌లో ఇది మొదటిది. మంగళవారం భౌతిక శాస్త్రం, బుధవారం రసాయన శాస్త్రం, గురువారం సాహిత్యం, శుక్రవారం శాంతి బహుమతి, వచ్చే సోమవారం అంటే అక్టోబరు 14న అర్థశాస్త్రంలో నోబెల్ పురస్కారాలను ప్రకటిస్తారు.

## పనిమంతుడని పందిరేపిస్తే.. పిల్లి తోక తగిలి కూలిందట..

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. పనిమంతుడని పందిరేపిస్తే... పిల్లి తోక తగిలి కూలిందట.. గట్లనే ఉంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణకు గుండెకాయ వంటి హైదరాబాద్‌ను కాపాడుకోవటం చేతకాక, సామాన్యులపైకి బుల్డోజర్స్ పంపి భయాన్ని సృష్టించాడని తీరా చూస్తే, రాష్ట్రానికి వచ్చే ఆదాయం పడిపోయిందన్నారు. హైడ్రా హైరానాతో 2 నెలల్లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయింది. రిజిస్ట్రేషన్లు పడిపోయాయి. ఆదాయం తగ్గిపోయింది. అయ్యా.. నువ్వు కొత్తగా ఆదాయం సృష్టించుడు లేకుండా పాయే. కానీ, ఉన్నది ఊడగొడుతున్నవ్. ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నావో అర్థమైతుందా? నీ ఫోర్ బ్రదర్ సిటీపై ఫోకస్ చేసి, అక్కడ కృత్రిమ రియల్ బూమ్ కోసం

మిగితా 2వ పేజీలో



వివరాలు 2వ పేజీలో

## హైదరాబాద్ సీఎస్ఎంపీని అమృత్ 2.0లో చేర్చండి

### కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి

# హైదరాబాద్‌ను కాపాడుకునేందుకే కూల్చివేతలు



- హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్
- వాటిని మాయం చేస్తే ఎలా?
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో**

హైదరాబాద్‌ను కాపాడుకునేందుక కూల్చివేతలు తప్పవని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అందరి ఆమోదయోగ్యంతోనే చెరువుల పునరుద్ధరణ, మూసీ ప్రక్షాళన చేస్తామని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో 2014–23 కాలంలోనూ జలవనరులు కబ్జా కోరల్లో చిక్కుకున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. దీనిని సరిచేసే పనిని చేపట్టిన కాంగ్రెస్ సర్కార్‌పై రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్షాలు బురదచల్లడం సరికాదని సూచించారు. నిర్వాసితులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదేనన్న భట్టి, విపక్షాలు ఏ సలహాలు ఇచ్చినా స్వీకరించేందుకు సిద్ధమని తెలిపారు.

హైడ్రా పనితీరు, చెరువులు పునరుద్ధరణ, మూసీ ప్రక్షాళనపై విపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పూర్తి వివరాలు అందజేశారు. 2014 నుంచి 2023వరకు హైదరాబాద్‌లో చెరువులు ఎలా కబ్జాకు గురయ్యానే వివరాలను అధికారులు తెలిపారు. అనేక చెరువులు పూర్తిగా కబ్జాకు గురికాగా, మరికొన్ని పాక్షికంగా ఆక్రమణలు గురయ్యాయని తెలిపారు. ఇవన్నీ హైదరాబాద్ ప్రజలు ఆస్తి అని, వీటిని రేపటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం, పారదర్శకమైన ప్రభుత్వమన్న భట్టి, ప్రభుత్వంపై ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని చెరువులు ప్రజల ఆస్తి అని, హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్ అని వ్యాఖ్యానించారు. ఇవి భాగ్యనగరాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాయని తెలిపారు. నగరంలో గత కొన్నేళ్లుగా చెరువులు మాయం అవుతున్నాయన్న ఆయన, మూసీని ఆధునికీకరించాలని గతంలో చాలా ప్రయత్నాలు జరిగాయని గుర్తుచేశారు. శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా చెరువుల ఆక్రమణలను గుర్తిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర విభజన జరిగే నాటికి ఎన్ని చెరువులు ఉన్నాయి, ఇప్పుడెన్ని ఉన్నాయి అనే పూర్తి వివరాలు సేకరిస్తున్నామని పేర్కొన్నారు. హైడ్రాను తీసుకొచ్చింది ముఖ్యమంత్రి కోసమో, మంత్రుల కోసమో కాదని, చెరువులు అన్యాక్రాంతం కాకుండా కొత్త నిబంధనలు తెచ్చుకున్నామని అన్నారు. చెరువులను భవిష్యత్ తరాలకు అందించాలని ఉపముఖ్యమంత్రి భట్టి వివరించారు.

"హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు నిర్మాణాలు కూల్చక తప్పదు. మూసీని బాగు చేస్తే హైదరాబాద్‌కు మరింత పేరొస్తుంది. ప్రస్తుతం ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలనే కూల్చుతున్నాం. బఫర్‌జోన్‌లోని నిర్మాణాలు కూల్చవద్దని ఆదేశించాం"– భట్టి విక్రమార్క, ఉప ముఖ్యమంత్రి ఇప్పటికైనా చెరువుల ఆక్రమణ ఆపాలన్న డిప్యూటీ సీఎం, మూసీలో మంచినీళ్లు లేకుండా డ్రైనేజీగా మార్చేశామని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో ఇతర దేశాల్లోనూ నదులు డ్రైనేజీల్లా ఉండేవని, వాళ్లు కాలనుగుణంగా మార్చుకున్నారని దీంతో నదులను ఆస్తులుగా మార్చుకున్నాయని వ్యాఖ్యానించారు. మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని ప్రతిపక్షాలు అంటున్నాయన్న ఆయన, టెండర్లే పిలవకుండా రూ.లక్షన్నర కోట్లు అవుతుందని ఎలా చెబుతారని ప్రశ్నించారు.

మూసీ సుందరీకరణ అంశంపై ప్రతిపక్షాలు తమ ఆలోచనలు తమకు తెలియజేయాలని కోరారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎవరికీ ఇబ్బంది కలిగించమన్న భట్టి, ఇళ్లను తొలగించిన బాధితులకు వేరేచోట ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు. కూలగొట్టిన ఇళ్ల కంటే మెరుగైన ఇళ్లను కల్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రజలకు మేలు జరగకూడదనేదే ప్రతిపక్షాల అజెండా అని ఘాటుగా స్పందించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చేందుకు ప్రతిపక్షాలు సలహాలు ఇవ్వాలని, పరిపాలనలో చిన్న చిన్న పొరపాట్లు జరిగితే సరిదిద్దుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని భట్టి అన్నారు.

## డీఎస్సీ పరీక్షల ద్వారా

# జిల్లాలో 140 మంది టీచర్లు ఎంపిక...



- అక్టోబర్ 9న సాయంత్రం సీఎం చేతుల మీదుగా నియామక పత్రాల పంపిణీ..
- సిరిసిల్ల నుంచి 2 బస్సులు, వేములవాడ నుంచి 1 బస్సు ఏర్పాటు
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:**

డీఎస్సీ పరీక్షల ద్వారా ఎంపికైన టీచర్ అభ్యర్థులు అక్టోబర్ 9న హైదరాబాదులో జరిగే నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక ృత జిల్లా కలెక్టరేట్ లో నియామక పత్రాలు పంపిణీ కార్యక్రమానికి అభ్యర్థుల హాజరుకు తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

ఈ సందరరేగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఖాళీగా ఉన్న 140 టీచర్ పోస్టులను డీఎస్సీ పరీక్షల ద్వారా ప్రభుత్వం భర్తీ చేయడం జరిగిందని, డీఎస్సీ ప్రకటించిన ఫలితాలు 1:3 రేషియో కింద అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించి 140 మన అభ్యర్థులను టీచర్ పోస్టులకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.

అక్టోబర్ 9న హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అభ్యర్థులకు నియామక పత్రాలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి ఎంపికైన 140 మంది అభ్యర్థులు హాజరయ్యేందుకు అవసరమైన చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అక్టోబర్ 9న మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ లోని వేదికకు చేరుకునే విధంగా వేములవాడ నుంచి 1 బస్సు, సిరిసిల్ల జిల్లా కేంద్రం నుంచి 2 బస్సులు అభ్యర్థులతో బయలుదేరాలని, ప్రతి బస్సు కు ఒక లైసెన్ అధికారి ఏర్పాటు చేయాలని, అభ్యర్థులకు అవసరమైన వాటర్ బాటిల్స్ ,స్నాక్స్ మొదలగు సౌకర్యాలు కల్పించాలని, అభ్యర్థులకు టిఫిన్ ,లంచ్, డిన్నర్ సౌకర్యాలు పక్కాగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

అభ్యర్థుల భద్రత ద ృష్ట్యా ప్రతి బస్సుకు ఒక పోలీసు అధికారి, ఒక ఏఎన్ఎం ఉండాలని అన్నారు. ఉదయం బస్సు ఎన్ని గంటలకు బయలుదేరుతుంది ఎక్కడి నుంచి బయలుదేరుతుంది మొదలగు సమాచారం అభ్యర్థులకు స్పష్టంగా ముందస్తుగా తెలియజేయాలని, సకాలంలో అభ్యర్థులు చేరుకునేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హైదరాబాదులో జరిగే నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లాలో ఎంపికైన అభ్యర్థులు హాజరయ్యే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని అన్నారు . ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ డిఇఓ రమేష్ డిఎం అండ్ హెచ్ ఓ వసంతరావు డి సి ఎస్ ఓ వసంత లక్ష్మి వేములవాడ సిరిసిల్ల ఆర్టిసి డిపో మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు..

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:**

వివిధ సమస్యలపై ప్రజావాణికి వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం చేయవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. జిల్లా సమీక ృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖలకు వస్తున్న అర్జీలను నిరీ?త గడువులోగా పరిష్కరించాలని సూచించారు. అనంతరం రెవెన్యూ శాఖ సమస్యలను కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా ఆయా మండల ప్రజా పరిషత్ అధికారులు మరియు తహసీల్దార్లతో సమీక్షించారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డీఆర్డీఓ శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 11,713.49 కోట్లు విడుదల చెయ్యండి

(మొదటి పేజీ తరువాయి)

మాత్రమే విడుదల చేశారని, అవి ఏమాత్రం సరిపోవని అదనంగా రూ.23.56 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర పునర్విభన సమస్యల పరిష్కారానికి సహకరించాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. షెడ్యూల్ 9లోని (చట్టంలోని 53, 68, 71 సెక్షన్ల ప్రకారం) ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల పంపిణీ, షెడ్యూల్ పదిలోని సంస్థల వివాదం (చట్టంలోని 75 సెక్షన్ ప్రకారం) సామరస్యపూర్వక పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పునర్విభజన చట్టంలో ఎక్కడా పేర్కొని ఆస్తులు, సంస్థలను ఆంధ్రప్రదేశ్ క్లెయిమ్ చేసుకుంటున్నందున, వాటిలో రాష్ట్రానికి న్యాయం జరిగేలా చూడాలని కేంద్ర మంత్రి షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

తెలంగాణ రాష్ట్రానికి అదనంగా 29 అదనపు ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని కేంద్ర మంత్రి అమిత్ షాను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్ర పునర్విభజన సమయంలో తెలంగాణకు కేవలం 76 మంది ఐపీఎస్ అధికారులను మాత్రమే కేటాయించారని తెలిపారు. ఐపీఎస్ క్యాడర్‌పై రివ్యూ వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రిని సీఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, దిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, డీజీపీ జితేందర్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ సీఎస్ఎంపీని అమృత్ 2.0లో చేర్చండి

### కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి

**బలగం టీవీ,న్యూఢిల్లీ**

హైదరాబాద్ సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్‌ను(సీఎస్ఎంపీ) అమృత్ 2.0లో చేర్చాలని, లేకపోతే ప్రత్యేక ప్రాజెక్టుగా చేపట్టాలని కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడిక్కడ కేంద్ర మంత్రి ఖట్టర్‌ను సీఎం కలిశారు. చారిత్రాక హైదరాబాద్ నగరంలో పురాతన మురుగుశుద్ధి వ్యవస్థే ఉందని, అది ప్రస్తుత అవసరాలకు తగినట్టుగా లేదని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. హైదరాబాద్ సమీప పురపాలక సంఘాల్లోనూ సరైన మురుగునీటి పారుదల వ్యవస్థ లేదని ఆయన కేంద్ర మంత్రి దష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో ప్రజల జీవన ప్రమాణాలు ప్రపంచ స్థాయి నగరంలో మాదిరి ఉండాలంటే నగరంతో పాటు సమీప మున్సిపాలిటీల్లో 100 శాతం ద్రవ వ్యర్థాలను శుద్ధి చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌తో పాటు సమీప 27 పురపాలక సంఘాలతో కలుపుకొని కలిపి 7,444 కిలో మీటర్ల మేర రూ.17,212.69 కోట్లతో సీఎస్ఎంపీకి డీపీఆర్ రూపొందించినట్టు సీఎం తెలిపారు. ఆ డీపీఆర్‌ను కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. సీఎస్ఎంపీని అమృత్ 2.0లో చేర్చి ఆర్థిక సహాయం చేయడం, లేకపోతే ప్రత్యేక ప్రాజెక్టుగా గుర్తించి నిధులివ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

హైదరాబాద్ నగరంలో 55 కిలోమీటర్ల మేర మూసీ నది ప్రవహిస్తోందని, ఇరువైపులా కలిపి 110 కిలోమీటర్ల మేర నగరంలోని మురుగంతా మూసీలోనే చేరుతోందని తెలిపారు. ఇలా మురుగు మూసీలో చేరకుండా ఉండేందుకు ట్రంక్ సీవర్స్ మెయిన్స్, లార్జ్ సైజ్ బాక్స్ డ్రెయిన్స్, కొత్త సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి రూ.4 వేల కోట్లతో డీపీఆర్ రూపొందించినట్టు సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఆ డీపీఆర్‌ను కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సమర్పించారు. ఆ డీపీఆర్‌ను ఆమోదించడంతో పాటు పనుల అనుమతికి చొరవ చూపాలని కేంద్ర మంత్రిని కోరారు.

హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్-శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కిలో మీటర్లు), రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కిలో మీటర్లు), ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కిలో మీటర్లు), మియాపూర్-పటాన్‌చెరు (13.4 కిలో మీటర్లు), ఎల్‌బీ నగర్-హయత్ నగర్ (7.1 కిలో మీటర్లు) మొత్తం 76.4 కిలో మీటర్ల మేర డీపీఆర్‌లు పూర్తయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 వ్యయం అవుతుందని అంచనా వేశామని, దీనిని కేంద్రం, తెలంగాణ ప్రభుత్వం 50:50 రేషియోలో జాయింట్ వెంచర్‌గా చేపట్టాలని భావిస్తున్నట్టు సీఎం తెలిపారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన డీపీఆర్‌ను సమర్పిస్తామని, అది త్వరగా కార్యరూపం దాల్చేందుకు సహకరించాలని సీఎం కోరారు. ముఖ్యమంత్రి వెంట నల్లగొండ, భువనగిరి, పెద్దపల్లి ఎంపీలు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జి.వంశీకష, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర పట్టణాభివ ద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు.

## పనిమంతుడని పందిరేపిస్తే.. పిల్లి తోక తగిలి కూలిందట..

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచిస్తున్నట్లున్నవ్ సామాన్యులు కొనుగోలు, అమ్మకం లేనిది బూమ్ ఎట్లా వస్తది? ఆదాయం ఎట్లా పెరుగుతది. ఏం చేద్దాం అనుకుంటున్నవ్ స్వామి తెలంగాణను%ా%! అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు.

## ఫ్యామిలీ కార్డ్ వదంతులు నమ్మొద్దు..

**బలగం టీవీ, హైదరాబాద్**

తెలంగాణలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పొందేందుకు పౌరసరఫరాల శాఖ దరఖాస్తులు విడుదల చేసినట్లు సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అవుతున్న వదంతులపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. తెలుగు భాషలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు అప్లికేషన్‌ను ఇప్పటి వరకు రూపొందించలేదని స్పష్టం చేసింది.ఫ్యామిలీ డిజిటల్ కార్డుపై ఎలాంటి దరఖాస్తులు స్వీకరించడం లేదని తెలిపింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు సంబంధించి తాము ఎలాంటి అప్లికేషన్ నమూనా పత్రావన్ని విడుదల చేయలేదని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ స్పష్టం చేసింది.అప్లికేషన్ విడుదలపై వదంతులను ప్రజలు నమ్మవద్దని ఆ శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ విజ్ఞప్తి చేశారు. గత రెండు రోజులుగా వివిధ సామాజిక మాధ్యమాల్లో తిరుగుతున్న దరఖాస్తు నమూనా పత్రాలపై సోమవారం స్పందించారు. మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం తెలుగులో ఒక అప్లికేషన్ రూపొందించి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరగడాన్ని ప్రభుత్వం గమనించింది. గ్రామాల్లో రేషన్ కార్డు లేని కుటుంబాలు ఆ దరఖాస్తు పూర్తి చేసి ఆధార్ సంఖ్య, సభ్యుల జనన ధ్రువీకరణ పత్రాలు, కుటుంబ ఫొటో జత చేసి స్థానిక వీఆర్ఓలకు ఇవ్వాలని ప్రచారం జరుగుతోంది.

# దుబాయిలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు..




- **ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

ఎమిరేట్స్ తెలంగాణ సాంస్కృతిక మరియు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన తెలంగాణ పూల పండుగ బతుకమ్మ సంబరాలు దుబాయి లో ఆల్ అహ్లీ స్పోర్ట్స్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో సుమారు 5000 మంది భారీ జన సందోహం నడుమ తెలంగాణ గ్రామీణ జీవన సంస్కృతిని ప్రతిబింబించేలా ఎంతో అట్టహాసంగా పండుగ వేడుకలు జరిగాయి.

ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, ఇండియన్ కాన్సులేట్ దుబాయ్ కార్యాలయం హెడ్ అఫ్ చాన్సరీ బిజేందర్ సింగ్, ప్రత్యేక అతిథిగా వర్ధమాన సినీ నటి కుమారి అనన్య నాగళ్ల , ప్రముఖ తెలంగాణ జానపద గాయని వరం , ప్రముఖ షార్ట్ ఫిల్మ్ కమెడియన్ సదానందం(సదన్న ), కార్యక్రమానికి హెూస్ట్ గా సోనీ పటేల్ తో పాటు పలువురు హాజరయ్యారుకళాకారులు డప్పు వాయిద్యాలతో బతుకమ్మలను ఎదుర్కొనగా, మహిళలు భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా గౌరీ దేవికి పూజలు జరిపి బతుకమ్మ ఆట పాటలతో ,కోలాటాల నృత్యాల నడుమ వేడుక ప్రాంగణం పులకించింది. .రంగు రంగు పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడపడుచుల పాటలు మరియు చప్పట్లతో మారుమోగిందిసప్తవర్ణాల శోభితమైన పూల దొంతరలు బతుకమ్మలు చూడ ముచ్చటగా నిలిచాయి , ఉదయం నుండే ఆడపడుచులు వాటిని ఎంతో అందంగా అలంకరించి రంగు రంగు పూలతో తీర్చిదిద్దారు వేడుక అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

ఈ సందర్భంగా ఈ టి సి ఏ వ్యవస్థాపక అధ్యక్షులు కిరణ్ కుమార్ పీచర, అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2011 నుంచి క్రమం తప్పకుండా యూఏఈ గడ్డ మీద వందల మందితో ప్రారంభమైన మొదటి బతుకమ్మ ఈ రోజు వేలాది మంది తెలంగాణ కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవడంఆనందంగా ఉందని అన్నారు. ఇలాంటి వేడుకలు మన సంప్రదాయాలు ఆచార వ్యవహారాలను పాటించడానికి, ఇక్కడ పుట్టి పెరిగిన పిల్లలకు కూడా తెలంగాణ సంస్కృతి ని తెలియ చెప్పేలా ఇలాంటి వేడుకలు దోహద పడుతాయని అన్నారు. ఈ టి సి ఏ అధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ యూఏఈ లో ఉన్న తెలంగాణ ప్రజల ఐక్యత , సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ, ఆపద లో ఉన్న తెలంగాణ బిడ్డలకు చేతనైనంత సహాయాన్ని అందించటం ఈ టి సి ఏ ముఖ్య ఉద్దేశ్యాలని అన్నారు. గల్ఫ్ సంక్షేమం కోసం 13 సంవత్సరాల నుంచి పోరాటం చేసామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల తరువాత గల్ఫ్ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వార అడుగులు పడడం అభినందనీయమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మరణించిన కార్మికులకు 5 లక్షల మృతధన పరిహారాన్ని అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామని, ముఖ్యమంత్రి పెద్ద మనసుతో అలోచించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి మరణించిన పేద కార్మికులందరికి వర్తించేలా చర్యలు చెప్పట్టాలని అన్నారు.విధి విధానాలతో కూడిన ప్రభుత్వపరమైన సంక్షేమ విధానానికి రూపకల్పన చేసి పారదర్శకంగా గల్ఫ్ లో నివసిస్తున్న తెలంగాణ ప్రజల కు ఉపయోగపడేలా కార్యాచరణ చేయాలని అన్నారు .

వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ,ఈటి సి ఏ ఆద్వర్యం లో భారీ ఎత్తున నిర్వహించబడిన సంబరాలు చూసి 14 సంవత్సరాలు క్రమం తప్పకుండా బతుకమ్మను నిర్వహిస్తున్న ఈటి సి ఏ కార్యవర్గ సభ్యులను వారి కృషిని అభినందనీయమని అన్నారు., ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గల్ఫ్ బాధితులను ఆదుకునేందుకు జీవో విడుదల చేయడం జరిగింది, దాని ప్రకారం గల్ఫ్ లో మా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి మరణించిన కుటుంబానికి 5 లక్షల సాయం చేస్తామని ఇది భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రం కూడా ఇయ్యని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. గల్ఫ్ కార్మికుల సమస్య పరిష్కారం కోసం మహత్మ జ్యోతి రావు పూలే ప్రజాబవన్ లో ప్రత్యేక అధికారిణి ఏర్పాటు చేసి ప్రవాసి దివాస్ క్రింద సమస్యలను పరిష్కారం చేస్తామని,అలాగే వివిధ గల్ఫ్ సంఘాల సలహాలు సూచనలు తీసుకొని గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.అరబ్ దేశం లో బతుకమ్మ పండుగను నిర్వహించడం చాల సంతోషాన్ని కలిగించిందని , ఇలాంటి సాంస్కృతిక పరమైన వేడుకలు భావితరాలకు మన ఆచార సంప్రదాయాలను తెలియచేయడానికి దోహదపడుతాయని అన్నారు . యూట్యూబ్ స్టార్ కమెడియన్ సదన్న చేసిన కామెడీ స్కిట్స్ నవ్వులు పూయించాయి మరియు జానపద గాయిని వరం పాడిన బతుకమ్మ పాటలు శ్రోతలను మంత్ర ముగ్ధులను చేసాయి. చిన్నపిల్లలు సైతం సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ చప్పట్లతో హుషరుగా ఆడిపాడటం అందరిని ఆకట్టుకొన్నాయి . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చీటీ జగదీష్ రావు గారు ,మహిళా సభ్యులు రాణి కోట్ల, అన్నపూర?, మౌనిక, విపుల, సారిక, దీపిక, మమత, సరోజ, సుధ , సంధ్య , సుమజ , రణీశ, , స్వప్న, శ్వేత , రమ్య , తదితర సభ్యులు పాల్గొన్నారు.






## 15 లక్షల రూపాయలతో ఉడాయించిన ఇందిరమ్మ కాలనీ సీఏ

**బలగం టీవీ , తంగళ్లపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీకి చెందిన సుమారు 20 మంది మహిళలు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు. గ్రామంలోని సి ఏ అన్నల్ దాస్ కళ్యాణి గ్రామంలోని 8 గ్రూపులకు సంబంధించిన సుమారు 15 లక్షల77వేల రూపాయలతో తమల్ని మొసగించి ఉడయించిందని ఆరోపించారు.రెక్కడికే గాని డొక్కాడని మా బ్రతుకులకు లక్షల్లో నష్టం జరిగిందంటూ కన్నీరు మున్నిరయ్యారు. మహిళలకు అన్యాయం జరిగితే గ్రామ రాజకీయ ప్రజా ప్రతినిధులు గాని ఐకెపి అధికారులు గాని సమస్య పరిష్కరిస్తాలేరని వాపోయారు.



# తొలి టీ20లో భారత్ ధనాదన్




**బలగం టీవీ, గ్వాలియర్**

బంగ్లాదేశ్‌తో తొలి టీ20లో భారత్ ఘన విజయం సాధించింది. తొలుత బంగ్లాదేశ్‌ను కట్టడి చేసిన భారత్ స్వల్ప లక్ష్యాన్ని హార్దిక్ పాండ్యా(39 నాటౌట్), సంజూ శాంసన్(29), సూర్యకుమార్ యాదవ్(29)లు దంచికొట్టడంతో 11.5 ఓవర్లలోనే ఛేదించింది. గ్వాలియర్‌లో 14 ఏండ్ల తర్వాత జరిగిన మ్యాచ్‌లో సూపర్ విక్టరీ కొట్టిన టీమిండియా మూడు టీ20ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

ఓపెనర్‌గా వచ్చిన అభిషేక్ శర్మ(16), సంజూ శాంసన్(29)లు తొలి ఓవర్ నుంచే ఉతికేశారు. అయితే.. సంజూతో సమన్వయలోపంతో అభిషేక్ రనౌట్ కావడంతో 25 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (29) తన స్టయిల్లో రెచ్చిపోగా.. మాజీ సారథి హార్దిక్ పాండ్యా(39 నాటౌట్) సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు.

అంతకుముందు గ్వాలియర్ స్టేడియంలో భారత బౌలర్ల ధాటికి బంగ్లా టాపార్డర్ కుప్పకూలింది. పేసర్ అర్ష్‌దీప్ సింగ్(3/14), మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి(3/31)లు మూడేసి వికెట్లతో విజ ృంభించగా బంగ్లా ఆటగాళ్లతో సగం మంది కనీసం రెండంకెల స్కోర్ కూడా చేయలేకపోయారు.10 ఓవర్లలోపే సగం వికెట్లు కోల్పోయిన జట్టును మెహిదీ హసన్ మిరాజ్(35), కెప్టెన్ నజ్ముల్ హుసేన్ శాంటో(27)లు ఆదుకున్నారు. దాంతో, బంగ్లాదేశ్ 19.5 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌటయ్యింది. ఈ మ్యాచ్‌తో టీ20ల్లో అరంగేట్రం చేసిన మయాంక్ యాదవ్ అరుదైన ఘనత సాధించాడు. తొలి అంతర్జాతీయ మ్యాచ్‌లో మొదటి ఓవర్ మెయిడెన్ వేసిన మూడో భారత బౌలర్‌గా అతడు రికార్డు నెలకొల్పాడు. మయాంక్ కంటే ముందు అజిత్ అగార్కర్, అర్ష్‌దీప్ సింగ్‌ల పేరిట ఈ రికార్డు ఉంది.




# పాకిస్థాన్‌పై భారత్ విజయం

**బలగం టీవీ, దుబాయ్**

మహిళల టీ20 ప్రపంచ కప్‌లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత మహిళల టీమ్ విజయం సాధించింది. పాక్‌పై ఆరు వికెట్ల తేడాతో గెలిచింది. భారత బ్యాటర్లలో షెఫాలీ వర్మ (32), జెమీమా రోడ్రిగ్స్ (23), హర్మన్ ప్రీత్ కౌర్ (29), కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును గట్టెక్కించారు. స్మృతి మంధాన (7), దీప్తి శర్మ (7) పరుగులు స్కోర్ చేశారు. ఇక పాక్ బౌలర్లలో ఫాతిమా 2 వికెట్లు తన ఖాతాలో వేసుకోగా, సాదియా, ఒమైనా చెరో వికెట్ పడగొట్టారు. అంతకుముందు పాకిస్థాన్ 8 వికెట్ల నష్టానికి 105 పరుగులు చేసింది.

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాక్ జట్టును తక్కువ స్కోరుకే కట్టడి చేశారు. పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 105 పరుగులు స్కోర్ చేసింది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ నిదా దర్ (28) టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఓపెనర్ మునీబా అలీ (17), ఫాతిమా సనా (13), మరో ప్లేయర్ అరూబ్ షా (14) పరుగులు చేశారు.ఇక భారత బౌలర్ల ధాటికి గుల్ ఫెరోజా డకౌట్ అవ్వగా, సిద్రా అమీన్ (8), ఒమైమా (3), ఆలియా (4) మాత్రం సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. ఇక భారత బౌలర్లలో అరుంధతి రెడ్డి (3/19), శ్రేయంకా పాటిల్ (2/6) అదరగొట్టారు. వీరితో పాటు దీప్తి శర్మ, ఆశా శోభన, రేణుకా సింగ్, చెరో వికెట్ పడగొట్టారు.ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే ఫెరోజాను రేణుకా సింగ్ ఔట్ చేయగా, ఆ తర్వాత మునీబా, సిద్రా కాసేపు నిలకడగానే రాణించారు. కానీ దీప్తి శర్మ బౌలింగ్‌లో సిద్రా క్లీన్‌బౌల్డ్ అయ్యి ఆ జట్టు కాస్త డీలా పడింది. ఆ తర్వాత కాసేపటికే ఒమైమాను అరుంధతి పెవిలియన్ బాట పట్టించింది.ఇక నిలకడగా ఆడుతున్న మునీబా శ్రేయంకా బౌలింగ్‌లో స్టంపౌట్ కాగా, ఆ తర్వాత క్రీజులో ఉన్న ఆలియాను అరుంధతి ఔట్ చేసింది. అలా భారత బౌలర్లు తమ కొనసాగించడం వల్ల పాక్ స్వల్ప స్కోరుకే పరిమితమవ్వాల్సి వచ్చింది.

# స్కాట్లాండ్‌పై వెస్టిండీస్ విజయం



**బలగం టీవీ, దుబాయ్**

మహిళల టీ20 ప్రపంచకప్‌లో ఆదివారం స్కాట్లాండ్ ఉమెన్స్ టీమ్‌తో జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. అలాగే విండీస్ భారీ నెట్‌రన్‌రేటుతో టేబుల్ టాపర్‌గా దూసుకెళ్లింది.

మొదట బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 99 పరుగులు చేసింది. అయిల్సా లిస్టర్ (26, 33 బంతుల్లో, 1 ఫోర్), కెప్టెన్ బ్రెయిస్ (25, 31 బంతుల్లో, 1 ఫోర్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. వెస్టిండీస్ బౌలర్లలో ఫ్లెచర్ మూడు వికెట్లు, హెన్రీ, హేలీ, రామ్‌హరక్ తలో వికెట్ తీశారు. ఆది నుంచే విండీస్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ స్కాట్లాండ్‌ను కోలుకోకుండా చేశారు.

అనంతరం ఛేదనలో వెస్టిండీస్ 11.4 ఓవరల్లో నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా అందుకుంది. క్వియానా జోసెఫ్ (31బీ 18 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్), డియాంద్రా డాటిన్ (28 నాటౌట్, 15 బంతుల్లో, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు వేగంతో బ్యాటింగ్ చేశారు. స్కాట్లాండ్ బౌలర్లలో ఒలివియా రెండు, ప్రియాన్జ, రాచెల్ చెరో వికెట్ తీశారు.50 బంతులు మిగిలుండగానే విజయాన్ని అందుకున్న వెస్టిండీస్ గ్రూప్-బీలో అగ్రస్థానంలో నిలిచింది. రెండు మ్యాచ్‌లు ఆడిన విండీస్ తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో ఓడింది. స్కాట్లాండ్‌పై విజయంతో 1.154 నెట్‌రన్‌రేటుతో టాప్‌లోకి దూసుకెళ్లింది.

# ఇంగ్లండ్‌కు మరో విజయం




**బలగం టీవీ, దుబాయ్**

మహిళల టీ20 వరల్డ్ కప్‌లో తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించిన ఇంగ్లండ్ రెండో పోరులో బలమైన దక్షిణాఫ్రికాను 7 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. ఆల్‌రౌండర్ నాట్ సీవర్ బ్రంట్(48 నాటౌట్), ఓపెనర్ డానియల్ వ్యాట్(43) అద్భుత ఇన్నింగ్స్ ఆడి విజయాన్ని లాగేసుకున్నారు. విజయానికి 4 పరుగులు అవసరం కాగా సీవర్ బ్రంట్ బౌండరీతో ఇంగ్లండ్‌కు రెండో విజయాన్ని కట్టబెట్టింది. దక్షిణాఫ్రికా బ్యాటింగ్‌లో ఫర్వాలేదనిపించినా పేలవమైన ఫీల్డింగ్‌తో ఇంగ్లండ్‌కు విజయాన్ని కానుకగా అప్పగించింది.

తొలుత ఆడిన దక్షిణాఫ్రికాను ఇంగ్లండ్ తక్కువ స్కోర్‌కే కట్టడి చేసింది. ఆరంభంలో దూకుడుగా ఆడిన సఫారీలు మిడిల్ ఓవర్లలో తడబడ్డారు. ఇంగ్లండ్ స్పిన్నర్ సోఫీ ఎకిల్‌స్టోన్(2/15) తిప్పేయడంతో ప్రధాన ప్లేయర్లు డగౌట్‌కు చేరారు. ఓవైపు వికెట్లు పడుతున్నా కెప్టెన్ లారా వొల్వార్డ్(42) మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడింది. ఆఖర్లో సీనియర్ ఆల్‌రౌండర్ మరినే కాప్(19) రాణించడంతో దక్షిణాఫ్రికా 6 వికెట్ల నష్టానికి 124 పరుగులు చేసింది.

125 పరుగుల ఛేదనలో ఇంగ్లండ్‌కు శుభారంభం దక్కలేదు.అయినా ఓపెనర్ డానియల్ వ్యాట్(43) క్రీజులో కుదురుకున్నాక భారీ షాట్లు ఆడింది. ఆమెకు జతకలిసిన నాట్ సీవర్ బ్రంట్(48 నాటౌట్) సైతం స్వీప్ షాట్ల ద్వారా బౌండరీలతో చెలరేగింది. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు అభేద్యమైన 64 రన్స్ కలిపి సఫారీలకు షాకిచ్చారు. విజయానికి 11 పరుగులు అవసరమైన దశల్ వ్యాట్ ఔట్ అయినా.. సీవర్ బ్రంట్ లాంఛనం పూర్తి చేయగా 7 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ విజయ గర్జన చేసింది.

# నేరుగా ఇంటర్మీడియట్‌కు...

- వచ్చే విద్యా సంవత్సరం నుండి మోడల్ స్కూల్ మాదిరి బీసీ గురుకుల లో కూడా పదవ తరగతి పాస్ కాగానే నేరుగా ఇంటర్మీడియట్ కి వెళ్ళేలా విద్యాశాఖకు ఆదేశాలు
- బీసీ గురుకులాల్లో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉండేలా ప్రభుత్వంతో చర్చిస్తున్నాం
- అన్ని గురుకులాల్లో ఎంసెట్ ,నీట్ కోచింగ్ ఇచ్చే విధంగా చర్యలు
- బీసీ గురుకుల పాఠశాలలో ఈ నెల 15-31 లోపు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలి
- బీసీ గురుకులాలు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండాలి
- గురుకుల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి
- హాస్టల్ వార్డెన్ ల ప్రమోషన్ల పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం..
- బీసీ సంక్షేమ శాఖ విస్తృత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్




**బలగం టీవీ, హైదరాబాద్**

ప్రజా పాలన లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం విద్య కు ప్రథమ స్థానం కల్పిస్తున్నామని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. బంజారాహిల్స్ లోని కొమురంభీమ్ భవన్ లో జరిగిన బీసీ సంక్షేమ శాఖ విస్తృత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం కలిసి దిశా నిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయిలో గురుకులాల పనితీరు పై వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. రాష్ట్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ లకి మించి తమ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లు రాబోతున్నాయని ఇందు కోసం ఈ సంవత్సరానికి 5 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. బీసీ గురుకులాలు రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండాలని ఈ సంవత్సరానికి 100 శాతం ఉత్తీర?త సాధించాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. అధికారుల పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. మెస్ చార్జీల పెంపు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని గ్రీన్ ఛానెల్ ద్వారా బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు అదనపు కరికులం యాక్టివిటీస్ దృష్టి సారించాలనీ సూచించారు.

వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రస్తుతం మోడల్ స్కూల్ లో అమలవుతున్న మాదిరి గురుకులాల్లో కూడా పదవ తరగతి ఉత్తీర?త కాగానే నేరుగా ఇంటర్మీడియట్ కి వెళ్ళేలా విద్యాశాఖకు ఆదేశాలు ఇచ్చారు. గురుకులాల్లో ఇంటర్మీడియట్ కంప్యూటర్ తో పాటు అన్ని కోర్స్ లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకులాల్లో చదువుతున్న 8,9,10 తరగతి విద్యార్థులకు రెడ్ క్రాస్, %చీజజ, చీూ% , స్కౌట్స్ అండ్ గైడ్స్ లలో ప్రతి విద్యార్థి రెండిటిలో ఉండేలా చూడాలని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం సూచించారు. అన్ని గురుకులాల్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి ఎంసెట్ ,నీట్ కోచింగ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు.గురుకులాల్లో ఏఎన్ఎం లు విధిగా విద్యార్థుల ఎత్తు ,బరువులు కొలవడంతో పాటు రక్తహీనత లేకుండా చూడాలని సూచించారు. గురుకుల సమస్యల పై ఎమ్మెల్యే ,ఎంపి ఆ జిల్లా మంత్రి ,ఎమ్మెల్సీ లు వారి నిధుల నుండి కేటాయించేలా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. దసరా సెలవుల అనంతరం ఈనెల 15 - 31 లోపు ప్రతి గురుకులాల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలని వారి నుండి సలహాలు సూచనలు తీసుకొని ఫీడ్ బ్యాక్ అందించాలన్నారు. దసరా పండగ లోపు రెంటెడ్ గురుకుల భవనాలకు 50 శాతం అద్దె చెల్లిస్తామని యజమాని తో మాట్లాడి భవనాల్లో మౌలిక వసతులు కల్పించేలా వారితో మాట్లాడాలని సూచించారు. విద్యార్థులు క్రీడలు , కల్చరల్ యాక్టివిటీస్ , ఫిజికల్ ఫిట్నెస్ , వ్యాసరచన పోటీలు ఏదైనా అంశంపై డిబెట్ లు ,సైన్స్ ఇన్నోవేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. స్టడీ సర్కిల్ల ద్వారా మోటివేషన్ స్పీచ్ ఏర్పాటు చేయాలని , రికార్డు ఆన్లైన్ క్లాస్ లు నిర్వహించాలన్నారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి గురుకుల లో బాక్స్ ఏర్పాటు చేసి ఆర్సిఓ లు పరిశీలించాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల లకు స్థల పరిశీలన చేయాలని త్వరలోనే భావనల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అన్ని గురుకులాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

తమ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని 11 వందల కోట్లతో 25 వేల పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించామని 19 వేల మందికి ప్రమోషన్లు ,35 వేల మందికి బదిలీలు చేపట్టినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు . ఎస్సి,ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో నియామకాలు పూర్తి చేశామన్నారు. దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న మోడల్ స్కూల్ సిబ్బందికి కూడా బదిలీలు పూర్తి చేశామని తెలిపారు.

అనంతరం బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం మాట్లాడుతూ రెసిడెన్షియల్ స్కూల్ కి మంచి చరిత్ర ఉందని నాణమైన విద్యతో పాటు పిల్లల్లో క్రియేటివిటీ పెంపొందించాలని సూచించారు. విద్యార్థులు 360 రోజుల్లో 300 రోజులు మీతోనే ఉంటారని వారిని మీ సొంత పిల్లల మాదిరి చూసుకోవాలని సూచించారు. నాయకత్వ దోరణి లో బిసి గురుకులాలు వెళున్నాయని సూచించారు. ఎస్సి ,ఎస్టీ, మైనార్టీ గురుకులలకు బీసీ గురుకులాలు ఆదర్శంగా ఉన్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ వచ్చిన తరువాత మౌలిక సదుపాయాల విషయంలో ఇబ్బందులు ఉండవన్నారు. సంవత్సరానికి 5-6 లక్షలు ఫీజ్ కట్టిన అలాంటి స్కూల్ లు ఉండవని ముఖ్యమంత్రి గారి ముందస్తు దృష్టితో కొత్తగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లు వస్తున్నాయన్నారు ఒక్కో విద్యార్థి ఒక్కో అంశంలో నిపుణులుగా ఉండేలా ప్రోత్సహించాలని సూచించారు. హాస్టల్ వార్డెన్ లు ప్రమోషన్ల పై త్వరలోనే నిర?యం తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారే సమస్య పరిష్కారం చేసుకొని రావాలని సూచించారు. డిబిసిడివోస్ , ఏడిబిసిడివోస్ పోస్టులు పెంచడానికి ప్రయత్నం చేస్తున్నామని హామీ ఇచ్చారు. బీసీ గురుకులాల్లో చదివే పిల్లలకు సమాజంపై అవగాహన కల్పించాలని బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం సూచించారు.సమావేశంలో బిసి సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి, గురుకుల సెక్రటరీ సైదులు , ఎంబీసీ కార్పోరేషన్ ఎండీ అలోక్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు, అడిషనల్ డైరెక్టర్ చంద్ర శేఖర్, జాయింట్ డైరెక్టర్ సంధ్య, నాయి బ్రాహ్మణ ఎండీ ఇందిరా ,బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , డిబిసిడివొస్, ఏడిబిసిడివొస్, ఆర్సివోస్, డిసివోస్, ప్రిన్సిపల్స్ ,హాస్టల్ వార్డెన్ లు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు బోనస్ చెక్కులు పంపిణీ

- ఒక్కొక్కరికి రూ. 1. 90 లక్షలు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం భట్టి



**బలగం టీవీ, హైదరాబాద్**

తెలంగాణ ప్రజాభవన్‌లో సింగరేణి కార్మికులకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్మికులకు రూ. 796 కోట్ల బోనస్ చెక్కులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పంపిణీ చేశారు. ఒక్కో కార్మికుడికి సగటున రూ. 1.9 లక్షలు బోనస్‌గా అందనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కార్మికులు బోనస్ చెక్కులు అందుకున్నారు. ఈ ఏడాది సింగరేణికి రూ.2412 కోట్ల లాభం రాగా.. అందులో 33 శాతం అంటే రూ.796 కోట్లను కార్మికులకు ప్రభుత్వం బోనస్‌గా ప్రకటించిన సంగతి తెలిసందే. దాదాపు 42 వేల మంది కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 1.90 లక్షల చొప్పున బోనస్‌గా అందుకుంటున్నారు. సింగరేణిలో పనే చేసే కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ఈ ఏడాది రూ. 5 వేల బోనస్ ప్రకటించారు.

డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ సంస్థలో ఔట్ సోర్సింగ్, రెగ్యులర్ ఎంప్లాయీస్ మధ్య ఖర్చు విషయంలో వ్యత్యాసం చాలా ఉందని అన్నారు. ఈ వ్యాత్యాసాన్ని తగ్గించుకోవానికి సంస్థ ప్రయత్నించాలని సూచించారు. ఒక టన్ను బొగ్గు ఉత్పత్తి చేయడానికి రెగ్యులర్ ఎంప్లాయిస్‌పై రూ.3 వేల నుంచి రూ.9 వేల వరకు ఖర్చు చేస్తుంటే.. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్‌పై మాత్రం రూ.1500- రూ.4,500 వరకు మాత్రమే ఖర్చువుతోందని అన్నారు. కార్మికుల వేతనాల్లో భారీ వ్యాత్యాసం ఉండడం శ్రమ దోపిడీ కిందకే వస్తుందని చెప్పారు. తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ శ్రమదోపిడీని సహించదని అన్నారు. అందుకే ఈ వ్యత్యాసాన్ని తగ్గించడంపై తమ ప్రభుత్వం దృష్టి సారిస్తుందని అన్నారు. సింగరేణిలో మినిమం వేజెస్ పెంచడానికి తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. అవసరమైతే ప్రత్యేకంగా ఓ కమిటీ వేసి కాంట్రాక్ట్, రెగ్యులర్ ఎంప్లాయీస్ మధ్య ఉండే వేతనాల వ్యత్యాసాన్ని తగ్గించడానికి తమవంతుగా ప్రయత్నిస్తామని డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు. సింగరేణి గనుల్లో పని చేసే కార్మికులు వైద్యం కోసం బయటకు వెళ్లే అవసరం లేకుండా చూస్తామన్నారు. సమీపంలోనే మెరుగైన వైద్యం అందించేందుకు అధునాతన హాస్పిటల్స్ నిర్మించనున్నట్లు చెప్పారు.

సింగరేణి భూమిని కేటాయిస్తే.. అక్కడ యంగ్ ఇండియా ఇంగిగ్రేటెడ్ స్కూల్స్‌ని పైలెట్ ప్రాజెక్ట్‌గా కింద నిర్మిస్తామని అన్నారు. పెన్షన్ విషయంలోనూ అధ్యయనం చేస్తామని.. ప్రస్తుతం రూ.8 లక్షలుగా ఉన్న పెన్షన్‌ను రూ.10 లక్షల వరకు పెంచేందుకు ప్రభుత్వం తరపున కృషి చేస్తామని కార్మికులకు భరోసా ఇచ్చారు.